క్లుప్తంగా...

అక్షరయాన్ పురస్కారాల ప్రదానం



అతిథి సత్కారం పొందుతున్న ఎమ్మెల్సీ వాణీదేవి

నాంపల్లి: అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావుకళా మందిరంలో పలువురు మహిళలు, బాలికలకు అక్షరయాన్ పురస్కారాలు 2022–2023 ప్రదానం చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగువర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ సురభి వాణీదేవి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఎస్.కె.జయచంద్ర, ఉమెన్ సేఫ్టీవింగ్ డీఐజీ సుమతి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీలక్ష్మి సమన్వయం చేశారు.

ఈఎంఆర్ఐ సంస్థలో దరఖాస్తుల ఆహ్వానం

గౌలిపురా: ఈఎంఆర్ఐ హైదరాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీస్ ఫౌండేషన్‌లో హాస్పిటల్ కో ఆర్డినేటర్, జిల్లా మేనేజర్‌గా హైదరాబాద్ జిల్లాలో పని చేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహీద్ షేక్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్‌ను తీసుకొని ఈ నెల 25న ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. హాస్పిటల్ కో ఆర్డినేటర్‌కు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, ఎంపీహెచ్‌డబ్ల్యూ అర్హతలు కలిగి ఉండి 30 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. జిల్లా మేనేజర్ కోసం బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్‌లో పాసై సంబంధిత రంగంలో 5 ఏళ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. కింగ్‌కోఠిలోని 108 రీజినల్ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. వివరాలకు 90000 01674, 91000 49108లలో సంప్రదించవచ్చు.

అలరించిన జానపద సంగీత విభావరి

గన్‌ఫౌండ్రీ: జానపద గీతాలు, నాటక రంగాన్ని కాపాడుకోవాలని పలువురు ప్రముఖులు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంగీత దర్శకులు సత్య శ్రీనాథ్ ఆధ్వర్యంలో జానపద గీతాల మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్థల దర్శకుడు బీఎం.రెడ్డి, జానపద యువ కిశోరం బ్రహ్మారాజ్‌కుమార్, సురభి జయచంద్ర వర్మను ఘనంగా సన్మానించారు. అనంతరం భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రత్యేకంగా జానపద గీతాలపై సంగీత విభావరి నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అంతకు ముందు జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు, గీతాలాపన, ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సినీ నటులు మురళీధర్, ఎల్.కిరణ్, సురభి రమేష్, అజయ్ పాల్గొన్నారు.


ప్రజల శ్రేయస్సు కోసం 'భారత భాగ్య సమృద్ధి యజ్ఞం'



చాంద్రాయణగుట్ట: భారతీయు శ్రేయస్సును ఆకాంక్షిస్తూ ప్రపంచ శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి సనాతన ధర్మ సంప్రదాయాలకు అనుగుణంగా 45 రోజుల పాటు మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నామని యాగం నిర్వాహకురాలు, లతామా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మాధవిలత కొంపెల్ల అన్నారు. సీతారాంబాగ్ శ్రీరామచంద్ర ఆలయంలో అక్టోబర్ 15 నుంచి నిర్వహించే భారత భాగ్య సమృద్ధి యజ్ఞం ప్రచార కార్యక్రమంలో శనివారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని కుమ్మర్‌వాడీ, దేవి ఆలయం తదితర ప్రాంతాల్లో ఆమె నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. యమన్ సింగ్, నవీన్‌యాదవ్, నాగరాజు, ఆర్.రాజు, ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీరామ వైభవం పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు భాషా చైతన్య సమితి, లక్ష్య సాధన ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవనాథ జీయర్ 54వ జన్మదినం సందర్భంగా శ్రీరామ వైభవం పుస్తకావిష్కరణ సభ శనివారం రవీంద్రరభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ దేవానథ జీయర్ మాట్లాడుతూ..సమాజంలో మానవత్వపు విలువలను తెలియజేసే శ్రీరాముడి మీద కవితా సంకలనం తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. అఖిల భారతీయ మందిర్ ప్రభందక పరిషత్ అధ్యక్షుడు మూసాపేట రామరాజు, శ్రీ విజయలక్ష్మీ, ఆలయ ప్రధాన అర్చకుడు అరుంధతి, రంగాచార్యులు, విశ్వసాహితీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి.జయరాములు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న త్రిదండి రామానుజ దేవనాథ జీయర్

మహాగణపతిం మనసా స్మరామి

గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గణనాథుల మండపాల వద్ద శనివారం మండప నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నేతలు మండపాల వద్దకు వచ్చి గణనాథులను దర్శించుకున్నారు. పలు ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



జియాగూడ భరత్‌నగర్ యూత్ అసోసియేషన్‌లో..



భజన కార్యక్రమంలో మహేష్‌నగర్ అసోసియేషన్ ప్రతినిధులు



గుడిమల్కాపూర్‌లో.. బీజేపీ నాయకుడు అమర్‌సింగ్ తదితరులు



కోఠి మెడికల్ కళాశాలలో..



ఛత్రి చౌరస్తాలో.. రాములు, ధినేష్ యాదవ్ పూజలు



పూజల్లో బీఆర్ఎస్ నాయకుడు జీవన్‌సింగ్



గోల్కొండ రిసాలబజార్‌లో..





శ్రీ దుర్గా అసోసియేషన్ గణనాథుడికి పూజలు నిర్వహించిన నరేందర్‌యాదవ్



హౌసింగ్ బోర్డు కాలనీలో.. కన్నయ్యలాల్



నిమజ్జనానికి ట్యాంక్‌బండ్‌కు తీసుకువెళ్తున్న మదిర సత్యనారాయణ కుటుంబసభ్యులు

గోషామహల్‌లో.. గోల్కొండ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రఘునందన్‌యాదవ్



ఐఎంపీఎస్‌లో.. డైరెక్టర్ మిథిలేష్‌కుమార్, విద్యార్థులు



కలేకమాన్‌లో.. డీసీపీ సాయి చైతన్య, మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తల్లాబ్ గోవింద్ కుమార్



ఆనంద్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఉస్మాన్‌షాహీలో.. పాండుయాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు



మణికంఠ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



యారోంకా యార్ గణేష్ మండపంలో..



శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



బేగంబజార్‌లో..



గౌలిగూడలో ఎవర్ గ్రీన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



లాల్‌దర్వాజాలో దత్తాత్రేయ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..



శ్రీ మాతా మాణిక్యేశ్వరి యూత్ అసోసియేషన్ పటేల్ నగర్ గౌలిపుర ఆధ్వర్యంలో..

నిమజ్జనోత్సవానికి పటిష్ట బందోబస్తు

- నిమజ్జనోత్సవాలలో పాతబస్తీకి మొదటి ప్రాధాన్యం
- జంట ఉత్సవాలకు అదనపు బలగాలతో...
- స్థానికుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఫ్లాగ్‌మార్చ్



డీసీపీ సాయి చైతన్య

చార్మినార్: వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపునకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా ముగిసేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పాతబస్తీ విగ్రహాలకు మొదటి ప్రాధాన్యం కల్పించి ముందుకు పంపించడానికి ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య తెలిపారు. బందోబస్తు, నిమజ్జనోత్సవాలు, మిలాద్–ఉన్–నబీ వేడుకల ఏర్పాట్లపై ఆయన 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రధాన ఊరేగింపు ఎక్కడి నుంచి ఎక్కడికి కొనసాగుతుంది?

- బాలాపూర్ నుంచి బయలుదేరే నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు చాంద్రాయణ గుట్ట, ఫలక్‌నుమా, లాల్‌దర్వాజ చౌరస్తా, శాలిబండ, మక్కా మసీదు, చార్మినార్, పత్తర్‌గట్టి, మదీనా, నయాపూల్, అఫ్జల్‌గంజ్, మొజంజాహీ మార్కెట్ ద్వారా ట్యాంక్ బండ్ చేరుకుంటుంది.

మొజంజాహీ మార్కెట్ చౌరస్తా వద్ద ఆగిపోయే పరిస్థితులుంటాయి కదా.. ఇందుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

- శాంతి భద్రతల దృష్ట్యా పాతబస్తీ వాహనాలకు మొదటి ప్రాధాన్యమిచ్చి వెనువెంటనే మొజంజాహీ మార్కెట్ ద్వారా ముందుకు కదిలించి క్లియర్ చేయడానికి ఇప్పటికే తగిన చర్యలు తీసుకుంటున్నాం.

ఇదేరోజు మిలాద్–ఉన్–నబీ వేడుకలు కూడా ఉన్నాయిగా!

- అవును. ఈ రెండు వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. మిలాద్ ర్యాలీని వచ్చే నెల 1వ తేదీకి వాయిదా పడడంతో ఇక ప్రధాన ఊరేగింపుపై మా ఫోకస్ ఉంది.

పాతబస్తీలో నిమజ్జనం కోసం ఎలాంటి ఏర్పాట్లున్నాయి?

- మీరాలం ట్యాంక్‌తో పాటు రాజన్న బావి సిద్ధంగా ఉన్నాయి.

బందోబస్తు ఎలా ఉంది?

- దక్షిణ మండలంలోని పోలీసు అధికారులతో పాటు 1400 మంది అదనపు బలగాలను రంగంలోకి దింపాం. ఇప్పటికే రాపిడ్ యాక్షన్ ఫోర్సు అందుబాటులో ఉంది.

ఎన్ని విగ్రహాలున్నాయి..?

- చార్మినార్, మీర్‌చౌక్, ఛత్రినాక, ఫలక్‌నుమా తదితర 4 ఏసీపీ పరిధుల్లో 12 వందలకు పైగా విగ్రహాలున్నాయి. మరికొన్ని చిన్న చిన్న మండపాల్లో కొలువై అక్కడక్కడ నిమజ్జనం జరుగుతున్నాయి.

నిమజ్జనం రోజు తీసుకుంటున్న చర్యలేమిటి?

- నిమజ్జనం సాఫీగా ముగిసి ఉత్సవాల నిర్వాహకులు తిరిగి తమ తమ గమ్య స్థానాలకు చేరుకునేంత వరకు బందోబస్తు కొనసాగుతుంది. ప్రతి వాహనం వెంట తమ పోలీసు కానిస్టేబుల్ ఉంటాడు.

అక్కినేనిని ఆదర్శంగా తీసుకోవాలి



మురళీమోహన్‌ను సన్మానిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

గన్‌ఫౌండ్రీ: కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలను శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి తరం నటులు అక్కినేనిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సినీనటుడు మురళీ మోహన్‌ను ఘనంగా సత్కరించారు. అంతకు ముందు గాయనీ గాయకుల అక్కినేని గీతాలపన ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి, కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాలి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు



లక్కీ డ్రాలో ఇల్లు పొందిన మహిళకు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ అందుతుందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. రెండవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం జరిగిన లక్కీ డ్రాలో గోల్కొండ ఎండీ లైన్స్‌కు చెందిన తబసుంబేగంకు అదృష్టం వరించింది. దీనికి సంబంధించిన మంజూరు పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే టోలిచౌకిలోని తన కార్యాలయంలో తబసుంబేగంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మజ్లిస్ పార్టీ ఎప్పుడూ ప్రజా సేవలో ఉంటుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గం నుంచి 500 మందికి లక్కీ డ్రా ద్వారా కొల్లురులో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లభించాయన్నారు. లబ్ధిదారుల వెంట ఉండి తాను స్వయంగా కొల్లూరు వెళ్లి వారికి కేటాయించబడ్డ ఇళ్లను చూస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ, సంక్షేమ పథకాల ద్వారా కార్వాన్ నియోజకవర్గంలో వందలాది కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం లభించిందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు పథకాల ద్వారా లబ్ధిపొందన మహిళలు స్వయం సహాయ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ గ్రూప్‌లకు తాను అండగా ఉండి ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆయన పలువురు నిరుపేదల కుటుంబాల సభ్యులకు శాస్త్రచికిత్స, వైద్య చికిత్సల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, మజ్లిస్ సీనియర్ నాయకులు సయ్యద్ రఫత్‌హుస్సేన్ తదితరులున్నారు.

పురస్కారాలు స్ఫూర్తిని నింపుతాయి



పురస్కార గ్రహీతలతో ఎస్.వేణుగోపాల చారి

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజంలో అవార్డులు బాధ్యతలను పెంచడంతో పాటు ఇతరులలో స్ఫూర్తిని కలిగిస్తాయని ఎమ్మెల్సీ ఎస్.మధుసుదనాచారి అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి అలేఖ్య కైకాన్ అవార్డులను ప్రధానం చేశారు. బలగం ఫేమ్ కొమురయ్య, వివిధ రంగాల్లో సేవలందించిన వారికి అవార్డులను అంతకు ముందు చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్, నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ వేణుగోపాల చారి, ఎస్‌బీఐ విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసుదన్, సంస్థ వ్యవస్థాపకురాలు ఉపద్రష్ట అరుణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జంట ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు



మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ ప్రతినిధుల సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ తదితరులు

చార్మినార్: మర్కజీ మిలాద్ జులుస్ కమిటీ ప్రతినిధులతో పాటు ముస్లిం మత పెద్దలతో నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సమావేశం నిర్వహించారు. 35 ఏళ్ల తరువాత వినాయక ఉత్సవాలు, మిలాద్–ఉన్–నబీ వేడుకలు ఈనెల 28న ఒకేరోజు రావడంతో ఆయన శనివారం పాతబస్తీ పురానీహవేలిలోని దక్షిణ మండలం డీసీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మిలాద్–ఉన్–నబీ వేడుకలు, వినాయక నిమజ్జనోత్సవాలు ఒకేరోజు రావడంతో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తగిన ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. ముస్లిం మత పెద్దలతో పాటు గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఇందులో భాగంగా దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిలాదున్‌నబీ వేడుకల సందర్భంగా నిర్వహించే ర్యాలీలను అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేసినందుకు మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ అడిషనల్ సీపీ సుధాకర్, ఎస్‌బీ అడిషనల్ సీపీ విశ్వ ప్రసాద్, క్రైమ్స్ జాయింట్ సీపీ గజరావు భూపాల్, సౌత్, ఈస్ట్ జోన్ డీసీపీ సీహెచ్.రూపేశ్, సౌత్, వెస్ట్ జోన్ డీసీపీ కిరణ్ కారే, అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చార్మినార్: సిటీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ ఎల్.తిరుపతికి 2023 సంవత్సరానికి ఐసీఎస్ఎస్ఆర్ రీసెర్చ్ ప్రాజెక్టు మంజూరయ్యింది. ఈ ప్రాజెక్టులో భాగంగా పని చేయడానికి ఒక రిసెర్చ్ అసిస్టెంట్, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ తెలిపారు. ప్రతిభ ఉండి అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. రీసెర్చ్ అసిస్టెంట్‌గా పని చేయడానికి ఆసక్తి కలిగి సామాజిక శాస్త్రాల్లో 55 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. వీరు ఎంఫిల్/నెట్/స్లెట్/పీహెచ్‌డీలలో ఏదైనా అదనపు అర్హత కలిగి ఉండాలన్నారు. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌గా ఆసక్తి కలిగిన వారు సామాజిక శాస్త్రాలలో పీజీ 55 శాతం మార్కులతో పాసై ఉండాలన్నారు. ఆసక్తి కలిగి అర్హతలు కలిగిన పరిశోధక అభ్యర్థులు వారి బయోడేటాను మైనర్‌రిసెర్చ్‌ప్రాజెక్ట్‌పీఎస్23ఃజిమెయిల్.కామ్‌కు ఈనెల 30వ తేదీ లోపుపంపాలన్నారు. వివరాలకు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ ఎల్.తిరుపతిని 8106014469లో సంప్రదించాలన్నారు.

మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు



పరమేష్ సింగ్

అబిడ్స్: మద్యం మత్తులో బస్తీలో నానా హంగామా సృష్టించిన వ్యక్తికి న్యాయస్థానం మూడు రోజుల జైలు శిక్ష విధించింది. మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దిలవార్‌గంజ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..దిలవార్‌గంజ్‌లో నివసించే పరమేష్ సింగ్(21) మద్యం మత్తులో బస్తీలో నానా హంగామ సృష్టించాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు అతడిని అరెస్టు చేసి పోలీసులు కోర్టులో హాజరుపరచగా సెంకడ్ సెషన్ మెట్రోపాలిటన్ స్పెషల్ జడ్జి మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. పోలీసులు నిందితుడిని జైలుకు తరలించారు.

టీఎస్‌పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయండి



విక్రమ్‌గౌడ్

అబిడ్స్: సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మద్యం నోటిఫికేషన్లపై ఉన్న శ్రద్ధ ఉద్యోగాల నోటిఫికేషన్లపై లేదని రాష్ట్ర బీజేపీ యువనాయకుడు ఎం.విక్రమ్‌గౌడ్ పేర్కొన్నారు. మరోసారి గ్రూప్–1 ప్రిలిమ్స్ రద్దు కావడంతో లక్షలాది మంది భవిష్యత్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..టీఎస్‌పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. చైర్మన్ ఈ ఘటనకు బాధ్యత వహించి స్వచ్ఛందంగా రాజీనామ చేస్తే బాగుంటుందన్నారు. గ్రూప్–1 రాసిన అభ్యర్థులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత పట్ల కేసీఆర్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తూ వారి భవిష్యత్‌తో ఆటలాడుకుంటుందని ఆరోపించారు.

జీఎన్ఐటీఎస్‌లో ఆకాథాన్



ఆకాథాన్‌లో పాల్గొన్న వారితో కళాశాల అధ్యాపక బృందం

గోల్కొండ: తమ కళాశాలలో అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో బోధన జరుగుతుందని షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో ఎస్ఐహెచ్ ఇంటర్నల్ ఆకాథాన్ నిర్వహించారు. ఈ ఆకాథాన్‌లో 110 టీమ్‌లు పాల్గొన్నాయి. ఇందులో 30కిపైగా హార్డ్‌వేర్ సొల్యూషన్స్, 80కిపైగా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ఆకాథాన్‌లో తమ కళాశాలకు చెందిన ఎందరో ఔత్సాహిక విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని ప్రిన్సిపాల్ అన్నారు. ఐఅండ్ఐ డీన్ డాక్టర్ ఎస్.కల్యాణి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పరిశుభ్రత పాటించాలి



గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో వార్డులను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్

గోల్కొండ: ఆస్పత్రిలో పరిశుభ్రతను పాటించడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత అన్నారు. శనివారం ఆమె గోల్కొండ ఏరియా ఆస్పత్రిని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహర్‌ఉల్లాతో కలిసి ఆస్పత్రిలోని వివిధ విభాగాలతో పాటు ఓపీ విభాగాన్ని ఇన్‌పేషంట్స్ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఇన్‌పేషంట్స్ వార్డులో ఉన్న రోగులతో మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆపరేషన్ థియేటర్‌ను నీట్‌గా ఉంచడంతో పాటు థియేటర్‌లో వైద్యులు, డాక్టర్ల సహాయకులను మాత్రమే అనుమతించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్‌రావు, సివిల్ సర్జన్ డాక్టర్ ఎం.గోపాల్ తదితరులున్నారు